# కృతజ్ఞతాంజలి


నాకు తెలుగు భాషా మాధుర్యాన్ని చవి చూపించి అభిమానమేర్పడేటట్లుగా అను నిత్యము ప్రోత్సహిస్తూ పాఠాలు బోధించిన మా గురువర్యులు కీ॥శే॥ శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామి గారికి, శ్రీ దైతా శివరామ శాస్త్రి గారికి నా కృతజ్ఞతా పూర్వక అభివందనములు.

నా చేత ఎమ్.ఏ చదివించి, ఎమ్.ఫిల్ చేయుటకు ప్రోత్సహించి కావలసిన అంశము నిచ్చిన మా తాతగారు కీ॥శే॥ కవిశేఖర శ్రీ గురుజాడ రాఘవ శర్మగారికి నా శిరస్సు వంచి పాదాభివందనము చేయుచున్నాను.

నన్ను కని, పెంచి, విద్యాబుద్ధులు నేర్పి, నా యీ పి.హెచ్.డి పరిశోధనకు చేయూత నిచ్చి ఆశీర్వదిస్తున్న నా జననీ జనకులు శ్రీమతి గురుజాడ సరస్వతి, చిరంజీవి గారికి నా అభివందనములు. పరిశోధన చేయుటకు అనుమతించిన ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖాధికారులకు కృతజ్ఞతలు.

"కవిశేఖర" శ్రీ గురుజాడ రాఘవ శర్మ రచనలు - పరిశీలన" అను శీర్షిక పై పరిశోధన జరుపుటకు అవకాశము కల్పించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అధికారులకు తెలుగు ప్రాచ్య భాషా విభాగము బోధనావర్గ సభ్యులు ఆచార్య టి. సత్యవతి, ఆచార్య పి. వరప్రసాదమూర్తి, ఆచార్య జి. వై ప్రభావతి దేవి, డా॥ కె. సత్యనారాయణ, డా॥ఎన్.వి కృష్ణారావు, శ్రీమతి ఇ. మాధవి గార్లకు కార్యాలయ విభాగం నిర్వాహకులకు నా కృతజ్ఞతలు.

గురుజాడ రాఘవ శర్మ గారిమీద వారి మనుమరాలుగా నేనే ఈ పరిశోధన చేస్తే బాగుంటుందని సలహా యిచ్చి, నా పరిశోధనకు మార్గదర్శకులుగా వ్యవహరించి తమ అమూల్యమైన సూచనలను, సలహాలను అందించిన డా॥మన్నవ సత్యనారాయణగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతాభివాదములు.

నా పరిశోధనాంశము నామూలాగ్రముగా చూచి తమ అమూల్య సలహాలనందించిన పూజ్యులు శ్రీ యడవల్లి రమణరావు గారికి, బ్రహ్మశ్రీ చిట్టావూరి శివరామకృష్ణశర్మగారికి, కూచిభట్ల చంద్రశేఖర శర్మగారికి, శ్రీ రావి రంగారావు గారికి వ్యక్తిగత సమాచార సేకరణలో శ్రీ రాఘవ శర్మగారి కుమారులు శ్రీ గురుజాడ చిరంజీవి (దుర్గా నాగేశ్వర శర్మ) గారికి "ముఖాముఖి" లో పాల్గొన్న వారి కుటుంబసభ్యులు శ్రీ గురుజాడ వేంకటేశ్వరరావు గారికి, వారి సహచరులు శ్రీ కూచిభట్ల వారికి, జ్యోతిష విభాగములో నాతో సహకరించిన శ్రీ అద్దేపల్లి వేంకట రమణ గారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు.

నా సిద్ధాంతవ్యాసమును దిద్దుటకు సహాయము చేసిన శ్రీయుతులు కె.వై.ఎల్. నరసింహం గారికి వడ్లమన్నాటి ఉమామహేశ్వర ప్రభూజీ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

శ్రీ శర్మగారు రచించిన స్వాతంత్రోద్యమ గేయాలను శ్రావ్యంగా పాడి రికార్డుచేసిన వడ్లమన్నాటి గాయత్రి మహేష్ బృందము వారికి నమస్సుమాంజలులు.

నా పరిశోధనకు ప్రారంభము నుండి ఉత్సాహాన్ని, ఆర్థిక హార్దిక సహాయ సహకారములందిస్తున్న నా భర్త శ్రీ తాళ్ళూరి రామకృష్ణ ప్రసాద్ గారికి నా నమస్కారములు. మా పుత్ర ద్వయము ఫణిమాధవ్, ఆదిత్యసాయిలకు ఆశీస్సులు.

సకాలములో అందముగా డి.టి.పి చేసి ఇచ్చిన కూచిభట్ల వసుంధర రామకృష్ణ దంపతులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు. పరిశోధన గ్రంథాన్ని అందముగా అలంకరించి తీర్చి దిద్దిన మా తమ్ముళ్ళు చి॥ రామకృష్ణ సుందర నారాయణశర్మ దంపతులు బృందావన్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ మచిలీపట్నము వారికి, ఇండియన్ ప్రింటర్స్ విజయవాడ వారికి, చి॥ పూర్ణాంజనేయశర్మ దంపతులు విష్ణు ఏజన్సీస్ విజయవాడ వారికి నా ప్రేమ పూర్వక ఆశీస్సులు. ఈ పరిశోధన గ్రంథము సర్వాంగ సుందరముగా రూపొందుటకు, వ్రాయుటకు ప్రేరణ కలిగించిన ఆ తల్లి శ్రీ శారదామాత పాదార విందములకు మా ఇంటి ఇలువేల్పుఅయిన ఆ శ్రీకృష్ణ పరమాత్మకు, శ్రీకృష్ణోపాసకులైన మా నాయనమ్మతాత గార్లకు సాష్టాంగ నమస్కారములు చేయుచున్నాను.